క్లుప్తంగా

పేదలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని నేలమర్రిలో 20 మంది నిరుపేదలకు అదే గ్రామానికి చెందిన బచ్చలకూరి సాయిలు (దావీదు), కనకమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూరి సుందర్‌రావు–స్వరూపరాణి దంపతులు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బచ్చలకూర అరుణశ్రీ, బచ్చలకూరి ముత్తమ్మ, రాంపంగు మంగమ్మ, వెంకటమ్మ, కొలకపంగు రాములు, బచ్చలకూరి చిన వెంకయ్య, బచ్చలకూరి ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


చిలుకూరులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, నాయకులు

చిలుకూరు : చిలుకూరులో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నిధులు రూ.2 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ కొడారు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యవంతంగా, సకాలంలో పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, గ్రంథాలయం చైర్మన్ అంబాల వెంకటి, నాయకులు కస్తూరి సైదులు, కొల్లు సత్యనారాయణ, సైదులు, పాషా, మహముదా బేగం, వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభను విజయవంతం చేయాలి


మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : తెలంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ ఇతర కార్మికుల సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న గరిడేపల్లిలో నిర్వహించే ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ కోరారు. శనివారం రాత్రి మండల పరిధిలోని శ్రీనివాసపురంలో గ్రామ అధ్యక్షుడు తేలూరి కుమార్‌తో కలిసి మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆ సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి లింగయ్య, కామళ్ల సుందరయ్య, పలువురు కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

గరిడేపల్లి : బీసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు ఐక్యంగా లేకపోవడంతోనే హక్కులను సాధించుకోలేకపోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు కడియాల అప్పయ్య, పంగా గోవింద్, కందుల వెంకన్న, బుజ్జిబాబు తదితరులున్నారు.

వివాహానికి ఆర్థికసాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన అన్నదానం వెంకటాచారి –సుజాతల కూతురు భవాని వివాహం ఆదివారం స్థానిక వాసవి భవన్‌లో నిర్వహించారు. కాగా పెళ్లికూతురు భవానికి పట్టణానికి చెందిన వీర్లపాటి దయాకర్ శాంతల తరపున రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని న్యూ వాసవి భవన్ కమిటీ అధ్యక్షుడు వీర్లపాటి రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు, మాజీ ఎంపీటీసీ గుండా రమేష్ బాబు సామాజిక కార్యకర్త ఆకుల రాములు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారుల ప్రచారం

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆదివారం మండల పరిధిలోని నాణ్యతండా, కొమ్మాల ఆవాస గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట, పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే హరితహారం, సీజనల్ వ్యాధులు, నీటి సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు, వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, ఉపేందర్, లక్ష్మణ్, జి.మంజుల, కె.నాగలక్ష్మి, పి.శిరీష పాల్గొన్నారు.

సమస్యల వలయంలో 'నడిగూడెం'

- అందని మిషన్ భగీరథ నీరు
- డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద మౌలిక వసతులు కరువు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


చెన్నకేశ్వాపురం వద్ద ఎస్సారెస్పీ కాల్వ దుస్థితి


వేణుగోపాలపురం వద్ద గుంతలమయంగా రోడ్డు

నడిగూడెం : మండలంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు వాటిని పరిష్కరించడంపై దృష్టి సారించడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నిత్యం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఎస్సారెస్పీ కాల్వలు, పలు గ్రామాల మధ్య లింకు రోడ్లు, తాగు నీటి సమస్య ఇలా మరికొన్ని సమస్యలు తిష్ఠ వేశాయి.

అందని ఎస్సారెస్పీ జలాలు..

మండలంలోని పలు గ్రామాలకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి సాగు నీరు అందించేందుకు మేజర్, మైనర్ కాల్వలు నిర్మించారు. బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, వెంకట్రాంపురం, కరివిరాల గ్రామాలకు సాగు నీరందించేందుకు పదేళ్ల కిందట కాల్వలు నిర్మించారు. కానీ నాటి నుంచి చుక్క నీరు కూడా రావట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల ఎస్సారెస్పీ కాల్వలు పూడిపోయి కంపచెట్లమయంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సారెస్పీ నీరందిస్తారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

లింక్ రోడ్లు ఇలా..

మండల పరిధిలోని శ్రీరంగాపురం నుంచి సిరిపురం, శ్రీరంగాపురం నుంచి వల్లాపురం, ఎకలాస్‌ఖాన్ పేట తండా నుంచి మునగాల మండలం ముకుందాపురం, రత్నవరం నుంచి తెల్లబల్లి మీదుగా ఆకుపాముల, చాకిరాల నుంచి రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్లబల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. అలాగే నారాయణపురం క్రాసు రోడ్డు నుంచి నారాయణపురం గ్రామం వరకు, అలాగే వల్లాపురం నుంచి అనంతగిరి మండలం చనుపల్లి, రామాంజనేయనగర్ నుంచి వేణుగోపాలపురం మీదుగా మునగాల మండలం జగన్నాథపురం తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

నిరుపయోగంగా మిషన్ భగీరథ ట్యాంకులు

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో లక్షల రూపాయల వ్యయంతో మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించారు. కానీ నిర్మించినప్పటి నుంచి నిరుపయోగంగానే ఉంటున్నాయి. దీంతో ప్రస్తుతం నడిగూడెం, వెంకట్రాంపురం, చెన్నకేశ్వాపురం, తదితర గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి ఏర్పడింది.

మౌలిక వసతులు మరిచిన అధికారులు

మండలంలోని కాగితరామచంద్రాపురం, సిరిపురం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కానీ ఆ ఇళ్ల వద్ద మౌలిక వసతులు కల్పించడాన్ని మాత్రం అధికారులు మరిచారు. అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. దీంతో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లల్లోకి వారు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇలా మండలవ్యాప్తంగా ఉన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.


వెంకట్రాంపురంలో నిరుపయోగంగా మిషన్ భగీరథ ట్యాంకు

తాగునీరు రావడం లేదు



మా గ్రామంలో ఏడాది కిందట మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించారు. కానీ ఆ ట్యాంక్ ద్వారా నాటి నుంచి చుక్క నీరు సరఫరా కావడం లేదు. దీంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం.

– కైగూరి అనసూర్యమ్మ, వెంకట్రాంపురం

సాగు నీరందించాలి



మా గ్రామ సమీపాన ఎస్సారెస్పీ కాల్వలు నిర్మించారు. కానీ ఆ కాల్వలు నిరుపయోగంగానే ఉంటున్నాయి. అధి కారులు స్పందించి సాగు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. నీటి సరఫరా ఉంటే మేం రెండు సీజన్‌లలో వరి సాగు చేసుకుంటాం.

– లింగం నారాయణ, రైతు, వేణుగోపాలపురం

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


కరాటే క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్టూడెంట్ కోఫోకాన్ కరాటే విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆడపిల్లలకు ఈ శిక్షణ ఇప్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కరాటే క్లబ్ కోచ్ ఆరె. మాధవిలత, నవీన్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి


కోదాడరూరల్ : గ్రామీణ వైద్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘం భవన్‌లో జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ వైద్యులు గ్రామాల్లో పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పేరు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో గ్రామీణ వైద్యులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించి భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూతం శ్రీనివాసరావు, భుజంగరావు, వెంకన్నగౌడ్, నాగరాజు, కాసాని సత్యం, అంజిరెడ్డి, నాగరాజు, ఖాజా, సారీ, శ్రీకాంత్ ఉన్నారు.

హామీల అమలులో తాత్సారం


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సారం చేస్తోందని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి ఆరోపించారు. ఆదివారం పట్టణంలో హుజూర్‌నగర్ రూరల్ మండల సీఐటీయూ మహాసభ సురభి వెంకటేశ్వర్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ హమాలీలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వి.సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.హుస్సేన్, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కె.వీరారెడ్డి, ఎ.కొండలు, పి.నాగరాజు, ఎస్.శ్రీను, చంటి, రత్నం, గౌస్, ప్రసాద్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, యల్లమ్మ, రంగారెడ్డి, గోపులు, పుల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

100 అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటే లక్ష్యం


అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ వెంకన్న

మఠంపల్లి : మండలంలోని బీమ్లాతండాలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు సహకారంతో చేపట్టిన డా.బీఆర్.అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ఆదివారం స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజో చైర్మన్ రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 100 అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నారని, ఇప్పటికే 25 విగ్రహాలు ఇచ్చినట్లు తెలిపారు. అంతేగాక నియోజకవర్గంలో పురాతన దేవాలయాల ఆధునీకరణ, పాఠశాలల అభివృద్ధికి, ఉద్యోగాల కోసం ఎదురుచేసే యువతకు ఉచిత కోచింగ్, అన్నదాన కేంద్రాలు ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం ఇచ్చిన గుగులోతు అర్జున్‌నాయక్‌ను అభినందించారు. తదనంతరం తండాలో పక్షవాతంతో బాధపడుతున్న మంగ్యానాయక్ కుటుంబాన్ని పరామర్శించి రూ.25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు, ఓజో సభ్యులు, భూక్యా మట్టపల్లి, మోతీలాల్, రవినాయక్, రాజునాయక్, మేఘ్యా, కోటేష్, గోడియా, బిచ్చునాయక్, తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి

నాగారం : ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలతో ప్రజల్లో ఐకమత్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దీన్‌దయాల్, మేడెబోయిన యాదగిరి, దేశగాని నర్సయ్య, బొబ్బిలి భార్గవ్, వంగూరి మహేష్, అనంతుల సోమేష్, మంగదుడ్ల రమేష్, యాదవ సంఘం నాయకులు మంగదుడ్ల దశరథ, మంగదుడ్ల రమేష్, కన్నెబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు మేలు


కాపుగల్లులో జోడో యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లులో హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కొందరు నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు పేరుతో వేల కోట్ల కుంభకోణం జరిగినా ప్రభుత్వం ఎలాంటి విచారణ జరపకపోవడం ఎంటని ప్రశ్నించారు. ఈ కుంభకోణంలో అధికారులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులకు కూడా వాటాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న గుట్టల నుంచి మట్టిని తవ్వి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దీంతో పశువులు, గొర్రెలకు మేత లేకుండా పోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఇర్ల సీతరాంరెడ్డి, కాసాని రామారావు, ముత్తవరపు వీరయ్య, పోలంపల్లి వీరబాబు, కాసాని శ్రీనివాస్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సాయిబాబా మందిర వార్షికోత్సవం


సాయిబాబాకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం షిరిడీ సాయిబాబా మందిర వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. బాబా వారికి పంచామృతాలు, పండ్ల రసాలతో విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాల వినియోగం గావించారు. కార్యక్రమంలో అర్చకులు, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కవితను అరెస్ట్ చేస్తారనే ఆందోళనలు


మాట్లాడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల : బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేస్తారనే భయంతోనే బీఆర్‌ఎస్ నాయకులు రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి విమర్శించారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత మహిళా సర్పంచ్ నవ్యపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రవర్తించిన తీరుపై నోరు మెదపని బీఆర్‌ఎస్ నేతలు బండి సంజయ్ మాటలపై ఆందోళన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఉప ముఖ్యమంత్రి మహ్మద్ అలీ బంధువులు అఘాయిత్యాలు చేస్తున్న స్పందించని మహిళా కమిషన్ బండి సంజయ్ విషయంలో వెంటనే సుమోటో కేసుగా తీసుకోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. సమావేశంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు ఉరిమళ్ల రామ్మూర్తి, నాయకులు తాళ్ల నరేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సైదులు, సతీష్, శ్రీకాంత్ ఉన్నారు.

టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా పొనుగోటి జంగయ్య



నేరేడుచర్ల : టీడీపీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడిగా పొనుగోటి జంగయ్యను నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదివారం నియమక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై పోరాటం చేయడంతో పాటు టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీకి పూర్వ వైభవం తేవాలి


కాగితరామచంద్రాపురంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

నడిగూడెం : తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో నిర్వహించిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీడీపీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో ఆ పార్టీ దిమ్మెను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండు నాగేశ్వరరావు, చిలుకూరు కన్వీనర్ సాతులూరి గుర్వయ్య, చిలుకూరు వైస్ ఎంపీపీ జనపనేని జానకిక్రిష్ణారావు, చక్రాల పిచ్చయ్య, ప్రసాద్, ఎస్‌కే.రఫీ, జహీర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా కొండా సోమయ్య



చిలుకూరు : తెలుగుదేశం పార్టీ చిలుకూరు మండల కన్వీనర్‌గా చిలుకూరు గ్రామానికి చెందిన కొండా సోమయ్య నియామకం అయినట్లు ఆయన ఆదివారం విలేకరులకు తెలిపారు. గ్రామాల్లో టీడీపీ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకుడు ఖమ్మంపాటి లింగయ్య ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబాన్ని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, ఎంపీపీ నెమ్మాది భిక్షంలు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, సర్పంచ్ షరీపుద్దిన్, ఇంద్రసేనారావు, పేర్ల శ్రీధర్, మురళీ, నాగార్జున, వెంకన్న తదితరులు ఉన్నారు.

విక్రమన్న చిరస్మరణీయుడు

దురాజ్‌పల్లి : పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన విక్రమన్న చిరస్మరణీయుడని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఆదివారం విక్రమన్న వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. నాయకులు కూనుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి, భరత్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో లోపించిన నాణ్యత!

- అధిక మొత్తంలో డస్టు వినియోగం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ఇష్టారీతిన చేపడుతున్న కాంట్రాక్టర్


రోడ్డు పనుల్లో వినియోగిస్తున్న డస్టు

మునగాల : మండల కేంద్రం నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు సుమారు రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తుందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి గరిడేపల్లి మండలంలో 8కి.మీ. మునగాల మండల పరిధిలో 10కి.మీ మేర ఉంది. ఈ రోడ్డు మార్గంలో చిలుకూరు, పెన్‌పహాడ్, గరిడేపల్లి, మునగాల మండలాలకు చెందిన 15 గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని ఈ ప్రాంత ప్రజలతో పాటు సీపీఎం పార్టీ ఉద్యమాలు చేపట్టింది. దీంతో ఎట్టకేలకు ప్రభుత్వం సీఆర్‌ఐఎఫ్ పథకం కింద నిధులు మంజూరు చేయడంతో కాంట్రాక్టరు రెండు నెలల క్రితం పనులు ప్రారంభించారు. కానీ 90 శాతం డస్టు, కేవలం 10 శాతం కంకరతోనే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఈ ప్రాంత ప్రజలు తెలిపారు. నాసిరకం పనులతో రోడ్డు అనతికాలంలోనే శిథిలమయ్యే అవకాశం ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ డస్టుతో నిర్మాణం చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ పనులున ఇష్టారీతిన చేపడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణపు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వీధులన్నీ అంధకారం..!

- మోతెలో రెండు నెలలుగా వెలగని వీధిలైట్లు


మోతెలో వెలగని వీధిలైటు

మోతె : మండల కేంద్రంలో గత రెండు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళలో వీధులన్ని చీకటిమయంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ప్రధాన రహదారిలో కూడా వీధి లైట్లు వెలగడం లేదని ప్రజలు తెలిపారు. అయితే ఐదు రోజుల క్రితం గ్రామంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మ జాతర జరిగిందని, అయినా వెలగని చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయడానికి ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామంలోని మూలమలుపుల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో వీధి కుక్కలు గ్రామస్తులను వెంబడిస్తుండడంతో భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మంత్రి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని టేకుమట్లలో బీఆర్‌ఎస్ మండల నాయకుడు కంచర్ల శ్రీధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన ఉప్పలమ్మ తల్లి పండుగకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, కుంట్ల భీష్మారెడ్డి, ఉయ్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు


జెడ్పీటీసీ ప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : మాజీ జెడ్పీటీసీ, పెద్దగట్టు మాజీ చైర్మన్ మామిడి ప్రసాద్‌యాదవ్ మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ప్రసాద్ అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఉన్నారు. అలాగే పిల్లలమర్రిలో మృతి చెందిన రైతు ఉల్లెందుల లింగయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు.